యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి

ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రజని

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): యువత ఉద్యోగాల కోసం కాకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి తెల్లప్రోలు రజని సూచించారు.

ఆదివారం కూకట్‌పల్లి బాలాజీనగర్‌లో మొట్ట రాజుపటేల్, సుభాష్, రామినేని ఆదిత్య, గౌర సతీష్‌కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన ఎంఆర్ ఫిన్‌టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఆమె ప్రారంభించారు. పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అందరూ ఐటీ రిటర్న్స్‌ఫైల్ చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

కార్యక్రమంలో మర్పల్లి కృష్ణారెడ్డి, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.



శాంతిపూజలో పాల్గొన్న బండి రమేష్ తదితరులు

పెద్దమ్మ గుడిలో శాంతిపూజ

అల్లాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్న పర్వత్‌నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఖైతలాపూర్ పెద్దమ్మ గుడిలో ఆదివారం శాంతిపూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ హాజరయ్యారు. పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

అభినందన..

కూకట్‌పల్లి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగను పురస్కరించుకుని పేదలకు మిఠాయిలు పంచిపెట్టిన లక్ష్మీపేట్ చిన్నారావును టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అభినందించారు. మూసాపేటలో గాంధీ బొమ్మ వద్ద పేదలకు మిఠాయిలు, దీపాంతలను బండి రమేశ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జీవీఆర్, తూము రజనీకాంత్, సప్పిడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



వ్యక్తి మృతదేహం

మియాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని మియాపూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హఫీజ్‌పేట్ జెన్‌ప్యాక్ సమీపంలో ఓ వ్యక్తి అపస్మారకస్థితిలో పడిపోయి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా చనిపోయి ఉన్నాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

జూడో టోర్నమెంట్‌లో సత్తా చాటిన విద్యార్థినులు

హైదర్‌నగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో ఇంటర్ కాలేజ్ జూడో టోర్నమెంట్ 2025-26 నిర్వహించారు. టోర్నమెంట్‌లో హైదర్ నగర్ సమతానగర్‌లోని రిషి యూబీఆర్ కళాశాల విద్యార్థినులు 78+ కేజీల విభాగంలో రజత పతకం, 78 కేజీల విభాగంలో కాంస్యం, 70 కేజీల విభాగంలో కాంస్యం, 68 కేజీల విభాగంలో కాంస్యం, 53 కేజీల విభాగంలో కాంస్య పతకాలు సాధించారు. వారిని కళాశాల కార్యదర్శి ఎంఎస్ రాజశ్రీ అభినందించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 21, వంకాయ 35, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జీ మిర్చి 35, కాకరకాయ 31, బీరకాయ 38, క్యాబేజీ 23, బీన్స్ 45, క్యారెట్ 50, గోబీపువ్వు 30, దొండకాయ 23, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 43, క్యాప్సికం 58, ఆలుగడ్డ 25, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 21, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 80, పర్వల్ రూ.55, పల్లికాయ 55, లోబా 40, ఆ కాకరకాయ 85. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



ఫతేనగర్ రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

రోడ్డుపై మురుగు పరుగు

● కొన్ని నెలలుగా సమస్య.. ప్రజల ఇబ్బంది

ఫతేనగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్ వద్ద మురుగు నీరు ఏరులై పారుతోంది. రెండవ నెంబరు ప్లాట్‌ఫాం నుంచి సనత్‌నగర్ వెళ్లే దారిలో ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద కొన్ని నెలలుగా మురుగు నీరు ఏరులై పారుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో సనత్‌నగర్ నుంచి ఫతేనగర్ రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు, సనత్‌నగర్‌లోని వివిధ కంపెనీలలో పనిచేసే కార్మికులు ఫతేనగర్‌కు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీటి ప్రవాహంతో దుర్వాసన వస్తుండడంతో ప్రజలు అవస్థపడుతున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



గౌసుద్దీన్‌ను సత్కరించిన నిర్వాహకులు

ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు

అల్లాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): న్యూ అల్లాపూర్‌లో గౌస్-ఏ-ఆజమ్ దస్తగిర్ దర్గా కమిటీ ఆధ్వర్యంలో గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గౌస్-ఏ-ఆజమ్ దస్తగిర్ దర్గా శాంతి, ప్రేమకు ప్రతీక అన్నారు. కార్యక్రమంలో ఇస్మాయిల్, ఫక్రుద్దీన్, మోసిన్, నూర్ ఖాన్, ఖదీర్ పాల్గొన్నారు.

షిరిడీనగర్‌లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని షిరిడీ నగర్‌లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన కాలనీలో పర్యటించారు. ప్రజలు డ్రైనేజీతోపాటు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ షిరిడీ నగర్ కాలనీలో ఓపెన్ నాలాకు రిటైనింగ్ వాల్ కొంతమేర పెండింగ్ ఉందని, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

కాలనీ వాసులు కాలనీ అసోసియేషన్ కార్యాలయం నిర్మించుకుంటామనగా.. తనవంతు సాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ అమరేందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ మూర్తి, ట్రెజరర్ ప్రవీణ్ సింగ్, సభ్యులు చంద్రమౌళి, ప్రకాష్, ఉదయ్‌కిరణ్, సాయిబాబా, రాజేష్, సురేష్‌బాబు, రమేష్, రాంగోపాల్, ఆనందబాబు, మూల్‌చందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



షిరిడీ నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



ఎర్రగడ్డలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

జూబ్లీహిల్స్‌లో బీజేపీని గెలిపించాలి

హైదర్‌నగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్ శాస్త్రీనగర్‌లో పార్టీ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు అందించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి బీజేపీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షురాలు సీహెచ్ స్రవంతి, డివిజన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, బీజేపీ వరంగల్ మాజీ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గోపాల్‌రావు, కె.వేణు, మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత, ప్రధాన కార్యదర్శి నీరజ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్‌కు పండ్లు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఫ్రూట్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు

కార్పొరేటర్‌కు శుభాకాంక్షలు

బాలానగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డిని ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేటర్‌కు పండ్లు, పుష్పగుచ్ఛం అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఖాజా, అసోసియేషన్ సభ్యులు మహ్మద్ మజర్, ఇర్ఫాన్, అస్లాం, సోహెల్, తబ్రేజ్ పాల్గొన్నారు.



సేవా భారతి ట్రస్ట్ ప్రతినిధులకు విరాళం అందజేస్తున్న రవీంద్రనాథ్

'సేవా భారతి' ట్రస్ట్‌కు విరాళం

అల్లాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): సేవా భారతి చారిటబుల్ ట్రస్టుకు నూతన ట్రస్టీ దుట్టా రవీంద్రనాథ్ లక్షరూపాయలు విరాళం అందజేశారు. మోతీనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ట్రస్ట్ ప్రతినిధుల సమక్షంలో ఈ విరాళాన్ని అందించారు. పలువురు రవీంద్రనాథ్‌ను అభినందించారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ మూర్తి, సూర్యనారాయణ, శ్రీచంద్ర, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

క్రాంతినగర్ కాలనీ

అధ్యక్షుడిగా కొలన్ హన్మంత్‌రెడ్డి



కాలనీ వాసులనుద్దేశించి మాట్లాడుతున్న హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలో ఉన్న క్రాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన సమావేశంలో కాలనీవాసులు ఆయనను వెల్ఫేర్ అసోయేషన్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మొత్తం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని, ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. క్రాంతినగర్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





క్రాంతినగర్ కాలనీ అధ్యక్షుడిగా కొలన్ హన్మంత్‌రెడ్డి


కాలనీ వాసులనుద్దేశించి మాట్లాడుతున్న హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలో ఉన్న క్రాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన సమావేశంలో కాలనీవాసులు ఆయనను వెల్ఫేర్ అసోయేషన్ ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మొత్తం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని, ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. క్రాంతినగర్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




తూము వినయ్‌కుమార్ దరఖాస్తును పరిశీలిస్తున్న ఏఐసీసీ డీసీసీ సెలెక్షన్ ఇన్‌చార్జి డా.అంజలి నింబాల్కర్

'క్రియాశీలకంగా పని చేసినప్పుడే గుర్తింపు'


పేట్‌బషీరాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : పార్టీ బలోపేతానికి క్రియాశీలకంగా పని చేసినప్పుడే పార్టీలో గుర్తింపు వస్తుందని ఏఐసీసీ డీసీసీ సెలెక్షన్ ఇన్‌చార్జి డా.అంజలి నింబాల్కర్ అన్నారు. కొంపల్లి మున్సిపల్‌లోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో మేడ్చల్ జిల్లా అధ్యక్ష పదవికి ఆసక్తి చూపుతున్న తెలంగాణ ఓబీసీ వర్కింగ్ ఛైర్మన్ తూము వినయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, నక్క ప్రభాకర్‌లతో ఆమె సమావేశమయ్యారు. ఆశావహులు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి కార్యకర్తలతో చర్చించిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిజాయితీగా కృషి, ప్రజా సేవయే అధ్యక్ష ఎన్నికకు ప్రధానమైన ప్రామాణికలు అవుతాయని ఆమె స్పష్టం చేశారు. అన్ని సామాజిక వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందన్నారు.











స్విమ్మింగ్‌లో లక్ష్మణ్‌రెడ్డికి స్వర్ణం


లక్ష్మణ్‌రెడ్డిని సత్కరిస్తున్న స్విమ్మింగ్ సంఘం ప్రతినిధులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాష్ట్ర మాస్టర్స్ అంతర్ జిల్లాల స్విమ్మింగ్ పోటీల్లో 80 ఏళ్ల వెటరన్ స్విమ్మర్, ఎంఎల్ఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి స్వర్ణ పతకం సాధించారు. ఆదివారం అంబర్‌పేట జీహెచ్ఎంసీ స్విమ్మింగ్ పూల్‌లో జరిగిన ఈ పోటీల్లో లక్ష్మణ్ రెడ్డి 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో 1 నిమిషం 45.88 సెకన్లలో రేసును పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచారు. లక్ష్మణ్‌రెడ్డిని రాష్ట్ర స్విమ్మింగ్ సంఘం ప్రతినిధులు, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సత్కరించారు.















ముగ్గురు తహసీల్దార్లూ బదిలీ

దుండిగల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాల తహసీల్దార్లూ బదిలీ అయ్యారు. గండిమైసమ్మ-దుండిగల్, కుత్బుల్లాపూర్, బాచుపల్లి మండలాల తహసీల్దార్లను శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ బదిలీ చేశారు. గండిమైసమ్మ- దుండిగల్ మండల తహశీల్దార్‌గా రెండేళ్లగా పని చేస్తున్న ఎంఏ మతిన్‌ను మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేయగా, యన స్థానంలో కలెక్టరేట్‌లోసూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఎన్. రాజేశ్వర్‌రెడ్డిని నియమించారు. కుత్బుల్లాపూర్ తహశీల్దార్‌గా పని చేస్తున్న సుజాత నాలుగు నెలలకే బదిలీ అయ్యారు. ఈమె స్థానంలో కీసర తహశీల్దార్‌గా పని చేస్తున్న అశోక్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. అదే విధంగా బాచుపల్లి మండల తహసీల్దార్‌గా రెండేళ్లగా పనిచేస్తున్న పూల్‌సింగ్‌ను ఉప్పల్ మండల తహసీల్దార్‌గా బదిలీ చేసి, ఆయన స్థానంలో బాచుపల్లి తహసీల్దార్ టీ.వాణిరెడ్డిని బదిలీ చేశారు. వీరందరూ డిప్యుటేషన్‌పై బదిలీ కావడం వల్ల వేతనాలు మాత్రం పాత మండలాల్లోనే తీసుకోవాల్సి ఉంటుంది.





గార్డెన్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా..

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని గార్డెన్ కాలనీలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత సింహారెడ్డి స్థానికులతో కలిసి ఆదివారం పర్యటించారు.మురుగు నీరు, రోడ్డు గుంతల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని బస్తీవాసులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. త్వరలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్షుడు వేణుగోపాల్,రాజేష్, ప్రతాప్,అనిల్‌కుమార్,శారద పాల్గొన్నారు.

తహసీల్దార్ల బదిలీపై హర్షం

నిజాంపేట, (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాల తహసీల్దార్లనూ బదిలీ చేసి, కొత్త వారిని నియమించినందుకు నిజాంపేట మున్సిపల్ కార్పొ రేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపింది.













మద్యం షాపుల దరఖాస్తుల గడువు పెంపు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : మద్యం షాపుల దరఖాస్తుల గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ నెల 18న డ్రా తీసే షాపులు కేటాయిస్తామని గత నెలలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, షాపుల కోసం తక్కువ దరఖాస్తులు రావడంతో ఈ నెల 23వ తేదీ వరకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం పెంచింది. 27వ తేదీన డ్రా తీయాలని అధికారులను ఆదేశించింది.



ఎల్‌ఓసీని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి అండ

జీడిమెట్ల, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. షాపూర్‌నగర్‌లో ఉన్న చంద్రశేఖర్ అనారోగ్యానికి గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులకు అవసరమైన డబ్బులు లేక ఆయన ఇబ్బంది పడుతున్న విషయం మాజీ ఎమ్మెల్యేకు తెలియడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. లక్షా 50 వేలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీని కూన శ్రీశైలంగౌడ్ ఆదివారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో లబ్ధిదారుడికి అందజేశారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, గుబ్బల రమణ, సతీష్, సదానంద్ పాల్గొన్నారు.

భారీ అగరబత్తీల విక్రయం



దీపావళి పండుగ సందర్భంగా బాంబులు కాల్చే వారు ప్రమాదాల బారిన పడకుండా వ్యాపారులు పొడవైన అగరబత్తీలను తయారు చేశారు. కుత్బుల్లాపూర్‌లోని చింతల్‌లో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణం వద్ద ఇబ్రహీం అనే వ్యక్తి పట్టణం నుంచి ఈ అగరబత్తీలను తెచ్చి ఒక్కొక్కటీ రూ.20కి విక్రయిస్తున్నాడు. వీటిని కొనుగోలు చేసేందుకు స్థానికులు ఆసక్తి చూపుతున్నారు.
-(పేట్‌బషీరాబాద్-ఆంధ్రజ్యోతి)





నాలా కన్వర్షన్ సమస్యను పరిష్కరించాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే గాంధీ లేఖ

మియాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నాలా కన్వర్షన్ సమస్యలతో సతమతమవుతున్న హెచ్ఎండీఏ పరిధిలోని స్థల యాజమానులు, నిర్మాణదారుల సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కోరారు. ఈ మేరకు సీఎంకు లేఖ రాసినట్లు ఆయన వెల్లడించారు. కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అప్పట్లో ధరణిలో ఎంట్రీ లేకపోవడంతో సమస్య తలెత్తిందన్నారు. స్థలంలోని 15 శాతం భాగాన్ని తాకట్టుగా పెట్టుకొని భవన నిర్మాణాలకు అనుమతులు తీసుకున్నా, పనులు పూర్తయిన తర్వాత నాలా కన్వర్షన్ సమస్యతో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ రావడం లేదన్నారు. ఈ కారణంగా నిర్మాణదారులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారని సీఎంకు వివరించారు. నిర్మాణాలు పూర్తయిన వాటికి నాలాకు సంబంధించిన చార్జీలు తీసుకొని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని, పంచాయతీ లే ఔట్‌లో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించాలని సీఎంను కోరినట్లు తెలిపారు.


ముగిసిన 'లీడర్‌షిప్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్-2025'

రాయదుర్గం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వేగంగా మార్పులు చెందుతున్న టెక్నాలజీని యువత అందిపుచ్చుకుని ఉపాధి అవకాశాలు పొందాలని తెలంగాణ కౌన్సిలర్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి అన్నారు. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలోని టీహబ్‌లో కోహర్ట్ లీడర్‌షిప్ ఎక్సలెన్స్ కాన్‌క్లేవ్ అవార్డు 2025 కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. కోహర్ట్ వ్యవస్థాపకుడు, సీఈవో క్రిష్ చింతలూరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులు, ఆవిష్కర్తలు పాల్గొన్ని విశ్లేషణాత్మక చర్చలు జరిపారు. లీడర్‌షిప్, ఇన్నోవేషన్, ట్రాన్స్‌ఫర్మేషన్ అనే థీమ్‌తో జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాల మధ్య సహకారం, వ్యూహాత్మక ఆలోచన, భవిష్యత్‌లో మార్గనిర్దేశం చేసేవిధంగా ఈ కార్యక్రమం నిలిచింది. బిజినెస్, అకడమిక్, ప్రభుత్వ ప్రతినిధుల మధ్య స్ఫూర్తిదాయకమైన చర్చలు, కీలక ప్రసంఘాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, డీజీఎం ఎం.సత్యప్రసాద్, రీజనల్ డైరెక్టర్ హేమంత్‌కుమార్‌రావు, నలంద యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సునా నియాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తా

హైదర్‌నగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని షిరిడీ నగర్‌లో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని కాలనీవాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ ఆదివారం కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. షిరిడీ నగర్ కాలనీలో ఓపెన్ నాలాకు రిటైనింగ్ వాల్ కొంతమేర పెండింగ్ ఉందని, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు కాలనీ అసోసియేషన్ కార్యాలయం నిర్మించుకుంటామని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. అసోసియేషన్ కార్యాలయం నిర్మాణం కోసం సాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ అమరేందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ మూర్తి, ట్రెజరర్ ప్రవీణ్‌సింగ్, సభ్యులు చంద్రమౌళి, ప్రకాష్, ఉదయ్‌కిరణ్, సాయిబాబా, రాజేష్, సురేష్‌బాబు, రమేష్, రాంగోపాల్, ఆనందబాబు, మూల్చందర్, నరేందర్ పాల్గొన్నారు.


షిరిడీనగర్ పర్యటనలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్







యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): యువత ఉద్యోగాల కోసం కాకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి తెల్లప్రోలు రజనీ సూచించారు. ఈ మేరకు కూకట్‌పల్లి బాలాజీనగర్‌లో మొట్ట రాజుపటేల్, సుభాష్, రామినేని ఆదిత్య, గౌర సతీష్‌కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన ఎంఆర్ ఫిన్‌టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఆదివారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పారదర్శకతకు పెద్ద పీట వేయాలని, అందరూ ఐటీ ఫైల్ చేసే విధంగా అవగాహన తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి కృష్ణారెడ్డి, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



మియాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని మియాపూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని సూచించారు. పోలీసుల వివరాల మేరకు.. హఫీజ్‌పేట్ జెన్‌ప్యాక్ సమీపంలో శనివారం సాయంత్రం రోడ్డు పక్కన ఓ వ్యక్తి పడి ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు అతడు మృతి చెందాడని నిర్ధారించుకున్నారు. బాధితుడిని గుర్తించేందుకు ఎలాంటి ఆధారాలు లేవన్నారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

యోగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు


ఖేల్‌కాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మాసశివరాత్రి పర్వదినం సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని యోగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. శివాలయంలో ఉదయం స్వామివారికి విశేష ఫలపంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు, యాగశాలలో మహామృత్యుంజయ హోమం నిర్వహించారు. సాయంత్రం నిత్యపూజలతో పాటు సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన మండపంలో స్వామివారి ఉత్సవ మూర్తులను అలంకరించి యోగేశ్వరీ సమేత యోగేశ్వరస్వామివారి దివ్య కల్యాణం జరిపించారు. ప్రధాన అర్చకుడు దత్తుశర్మ, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కార్మికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎంఐజీ రామాలయంలో..

ఎంఐజీకాలనీలోని రామాలయంలో మాసశివరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ఆవరణలో గల ఉపాలయాల్లో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. నిత్యాభిషేకం, రుద్రాభిషేకం, అర్చనలు జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

విరాళం అందజేత

అల్లాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): సేవా భారతి చారిటబుల్ ట్రస్టుకు నూతన ట్రస్టీ దుట్టా రవీంద్రనాథ్ రూ.లక్ష విరాళం అందజేశారు. మోతీనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో భాగంగా ఆయన ట్రస్ట్ ప్రతినిధుల సమక్షంలో ఈ విరాళాన్ని అందించారు. పలువురు రవీంద్రనాథ్‌ను అభినందించారు.









ఎమ్మెల్యే గాంధీ దీపావళి శుభాకాంక్షలు



మియాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలుఉ, పాత్రికేయులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుభాకాంక్షలు తెలియజేశారు. చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాక్షించారు. భారతీయ సంస్కృతికి ప్రతీక మన పండుగలు అని, ఆనందోత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగ దీపావళి అని ఆయన అన్నారు. నరకాసురుడిని సంహరించిన శుభ సందర్భాన్ని ప్రజలు దీపావళిగా చేసుకుంటారని ఎమ్మెల్యే వెల్లడించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, చిన్న పిల్లలు పటాకులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లక్ష్మీ నారాయణుని అనుగ్రహంతో ప్రజలందరికీ శుభం చేకూరాలని, సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు


గౌసుద్దీన్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

అల్లాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ అల్లాపూర్‌లో గౌస్-ఏ-ఆజమ్ దస్తగిర్ దర్గా కమిటీ ఆధ్వర్యంలో గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌస్-ఏ-ఆజమ్ దస్తగిర్ దర్గా శాంతి, ప్రేమకు ప్రతీక అన్నారు. కార్యక్రమంలో ఇస్మాయిల్, ఫక్రుద్దీన్, మోసిన్, నూర్ ఖాన్, ఖదీర్ పాల్గొన్నారు.



పతకాలతో క్రీడాకారులు

అన్య జోడీకి బ్యాడ్మింటన్ టైటిల్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఆలిండియా సబ్ జూనియర్ అండర్-13 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ అమ్మాయి అన్య ప్రొద్దుటూర్-కైరా రైనా (మహారాష్ట్ర) జోడీ విజేతగా నిలిచింది. బాచుపల్లిలోని చేతన్ ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో జరిగిన ఈ పోటీల్లోని బాలికల డబుల్స్ ఫైనల్లో అన్య-కైరా ద్వయం 21-10, 21-15తో దియా ఆనంద్- ఆభా జాదవ్‌పై గెలిచింది. బాలికల సింగిల్స్ ఫైనల్లో కైరా రైనా 21-13, 21-12తో జోహన్నాపై, బాలుర సింగిల్స్‌లో నుమాన్ 21-16, 21-13తో కావిష్ యాదవ్‌పై గెలిచి టైటిళ్లు సాధించారు. విజేతలకు అంతర్జాతీయ మాజీ షట్లర్ చేతన్ ఆనంద్, తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం కోశాధికారి కానూరి వంశీధర్ పతకాలు, ట్రోఫీలు ప్రదానం చేశారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 21, వంకాయ 35, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 35, కాకరకాయ 31, బీరకాయ 38, క్యాబేజీ 23, బీన్స్ 45, క్యారెట్ 50, గోబి పువ్వు 30, దొండకాయ 23, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 43, క్యాప్సికం 58, ఆలుగడ్డ 25, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 21, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 80, పర్వల్ రూ.55, పల్లికాయ 55, లోబా 40, ఆ కాకరకాయ 85. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

దీపావళి సందడి

మియాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో దీపావళి అమ్మకాలు జోరందుకున్నాయి. ముఖ్యంగా పూజకు ఉపయోగించే వస్తువులు పెద్దఎత్తున కొనుగోళ్లు జరుగుతున్నాయి. మియాపూర్ నుంచి బీహెచ్ఈఎల్, లింగంపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌ల మీద ఎటుచూసినా బొమ్మలు, పూల విక్రయాలే కనిపిస్తున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన దుకాణాల్లో బాణాసంచా అమ్మకాలు ఊపందుకున్నాయి. కొనుగోలుదారులతో రోడ్లు కిటకిటలాడుతున్నాయి. దీపావళి పూజకు ఉపయోగించే పూలు, అరటి, చెరకు గడలు విక్రయిస్తున్నారు.

కార్పొరేటర్‌కు దీపావళి శుభాకాంక్షలు

బాలానగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డిని ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేటర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ కార్యదర్శి ఖాజా, అసోసియేషన్ సభ్యులు మహ్మద్ మజర్, ఇర్ఫాన్, అస్లం పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగు నీటితో అవస్థలు

ఫతేనగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్ వద్ద మురుగు నీరు ఏరులై పారుతోంది. రెండవ ప్లాట్‌ఫాం నుంచి సనత్‌నగర్ వెళ్లే దారిలో ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద కొన్ని నెలలుగా మురుగు నీరు ఏరులై పారుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో సనత్‌నగర్ నుంచి ఫతేనగర్ రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు, సనత్‌నగర్‌లోని వివిధ కంపెనీలలో పనిచేసే కార్మికులు ఫతేనగర్‌కు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీటి ప్రవాహంతో పాటు దుర్గంధం వ్యాపిస్తుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.









